శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 235 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | సోమవారం 17 నవంబర్ 2025

# ప్రపంచంలోకెల్లా భారతీయ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది



- ప్రస్తుతం ప్రపంచంలోనే నాల్గోవ లార్జెస్ట్ ఎకానమీగా భారతదేశం ఎదిగింది
- 2047 కల్లా ప్రపంచంలో ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన దేశంగా భారతదేశం మారుతోంది
- 2014లో 11వ స్థానంలో ఉన్న భారతదేశం క్రమంగా అభివృద్ధి చెందింది
- వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలక బాధ్యత వహిస్తోంది
- చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం వల్లే

**అమరావతి**

భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అద్భుతమైన రాజ్యాంగాన్ని బీఆర్ అంబేద్కర్ మనకు రూపొందించి ఇచ్చారని ఉద్ఘాటించారు. ఓ ఛాయ్ వాలాగా ఉన్న నరేంద్రమోదీ ... దేశానికి అత్యుత్తమ ప్రధాని కాగలిగారు అంటే అది మన రాజ్యాంగం గొప్పదనమని అభివర్ణించారు. ఆదివారం గుంటూరు జిల్లాలో జరిగిన భారత రాజ్యాంగ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. రాబోయే రోజుల్లో ప్రపంచానికి భారతదేశం అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుందని వివరించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారతదేశం క్రమంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే నాల్గోవ లార్జెస్ట్ ఎకానమీగా భారతదేశం ఎదిగిందని నొక్కిచెప్పారు. 2047 కల్లా ప్రపంచంలో ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన దేశంగా భారతదేశం మారుతోందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలక బాధ్యత వహిస్తోందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. తొలుత ప్రింట్ మీడియా ... ఆ తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా.. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ వారి అభిప్రాయాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా కొంతమంది వ్యక్తి హననానికి పాల్పడటం దురదృష్టకరమని తెలిపారు. ప్రపంచంలోకెల్లా భారతీయ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని ఉద్ఘాటించారు. హెల్తీ హ్యాపీ సొసైటీ స్థాపనే రాజ్యాంగం లక్ష్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం

- సీఎం నితీశ్ రాజీనామా ఆరోజే..!
- నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది.
- ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం.
- ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు



## ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ

- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో కొత్త కోణం
- ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట.
- దిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడి
- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయీ తదితర నిందితులు ఇప్పటికే అరెస్టు




## ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?

- బీహార్ ఎన్నికల్లో రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు వినియోగించారు..
- ప్రశాంత్ కిషోర్ పార్టీ ఆరోపణ
- ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించారు
- అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసింది

## సంపద సృష్టి లేక తిరోగమనంలో ఏపీ

- ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్ జగన్ ఆందోళన
- 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది
- కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి
- సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా పరిస్థితి ఉంది



**తాడేపల్లి**

ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా ఆర్థిక పరిస్థితి ఉందని జగన్ తెలిపారు. కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్? వివరాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. తక్కువ ఆదాయ వృద్ధి, తక్కువ మూలధన పెట్టుబడి, పెరిగి పోతున్న రుణభారం అంటూ జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది. కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా పరిస్థితి ఉంది. టీడీపీ కూటమి - మిగతా3లో

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి

- ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందింది
- భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్
- మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారు



# క్రెడిట్ అంతా వారిదే

- సీఐఐ సమ్మిట్-2025 చరిత్ర సృష్టించింది: మంత్రి అనగాని..
- రాష్ట్రంలోని 3 ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు: మంత్రి అనగాని సత్యప్రసాద్
- సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారు
- పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన సత్తాను చాటారు
- మిగతా రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండటంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి



**అమరావతి**

విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించిందని, అన్ని జిల్లాలకు పరిశ్రమలు తీసుకొచ్చారని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదిక విశాఖ సీఐఐ సమ్మిట్-2025 అని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేశ్ పెద్దఎత్తున శ్రమిస్తున్నారని ప్రశంసించారు. విశాఖ వేదికగా ఈనెల 14, 15వ తేదీల్లో సీసీఐ భాగస్వామ్య సదస్సు-2025 జరిగిన సంగతి తెలిసిందే. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు కష్టపడిన సీఎం చంద్రబాబు, - మిగతా3లో

# ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ



లఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో మరో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట. దిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల విచారణలో.. ఉమర్ ఓ కరడుగట్టిన ఉగ్రవాది అని, తమ కార్యకలాపాల కోసం ఓ ఆత్మాహుతి బాంబర్ అవసరమని అతడు పట్టుబట్టినట్లు తెలిసింది. ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయీ తదితర నిందితులు ఇప్పటికే అరెస్టయ్యారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు.. దక్షిణ కశ్మీర్‌లోని ఖాజీగుండ్‌లో పొలిటికల్ సైన్స్ చదివిన జాసిర్ ఎలియాస్ 'డానిష్'ను అదుపులోకి తీసుకున్నారు. తాను గత ఏడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ తెలిపాడు. అయితే.. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం, ఇతర కారణాలతో అతడు వెనక్కి తగ్గడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. నిందితుల విచారణ ప్రకారం.. 2021లో డా.ముజమ్మిల్ గనాయీతో కలిసి తుర్కియే వెళ్లొచ్చిన తర్వాత ఉమర్‌లో మార్పు మొదలైంది. ఆ దేశంలో వారు జైషే మహమ్మద్ ప్రతినిధులను కలిసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పర్యటన తర్వాత ఉమర్, గనాయీ కలిసి బహిరంగ మార్కెట్ నుంచి పెద్దఎత్తున రసాయనాలను సేకరించడం ప్రారంభించారు. వీటిలో 360 కిలోల అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం అల్ ఫలా విశ్వవిద్యాలయ ప్రాంగణం సమీపంలో నిల్వ చేశారు. డిసెంబర్ 6న (బాబ్రీ మసీదు కూల్చివేత రోజు) భారీ పేలుళ్లకు ఉమర్ నబీ ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అంతలోనే ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కుట్ర బయటపడింది. ఇది కాస్త ఉమర్‌లో భయాందోళనకు దారితీయడం.. చివరకు ఎర్రకోట సమీపంలో ముందుగానే పేలుడు చోటుచేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 10న చోటుచేసుకున్న ఈ పేలుడు ఘటనలో 13 మంది మరణించారు.

# ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?




**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం వినియోగించిందని ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించినట్లు విమర్శించింది. తద్వారా ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలను ప్రభావితం చేసినట్లు ఆరోపించింది. కాగా, జన్ సూరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసిందని ఆరోపించారు. 'ఈ ఎన్నికల ఫలితం సమర్థవంతంగా కొనుగోలు ద్వారా లభించింది. జూన్ 21 నుంచి పోలింగ్ రోజు వరకు గెలుపు కోసం సుమారు రూ. 40,000 కోట్లు ఖర్చు చేశారు. ప్రజాధనంతో ప్రజల ఓట్లను కొనుగోలు చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన నిధులను మహిళలకు నగదు బదిలీల కోసం ఉపయోగించినట్లు నాకు తెలిసింది' అని ఆయన అన్నారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో డబ్బును తిరిగి పొందే సామర్థ్యం బీహార్ ఆర్థిక వ్యవస్థకు లేదని ఉదయ్ సింగ్ ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేయడానికి ఇప్పుడు చాలా తక్కువ నిధులు మిగిలి ఉన్నాయని విమర్శించారు. మరోవైపు జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి పవన్ వర్మ కూడా ఈ ఆరోపణను పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఖజానా ఇప్పుడు ఖాళీ అయ్యిందని తెలిపారు. 'మా దగ్గర సమాచారం ఉంది. అది తప్పు కావచ్చు. అంతేకాకుండా రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చిన రూ.10,000 మొత్తాన్ని వేరే ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన రూ. 21,000 కోట్ల నుంచి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి గంట ముందు రూ.14,000 కోట్లు అందులో నుంచి తీశారు. రాష్ట్రంలోని 1.25 కోట్ల మహిళలకు పంపిణీ చేశారు' అని ఆరోపించారు. కాగా, ప్రజా ధనాన్ని స్పష్టంగా దుర్వినియోగం చేయడం, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసే అనైతిక ప్రయత్నం ఈ చర్య అని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.

# తెరుచుకున్న శబరిమల.. భక్తులకు సూచనలివే!



**పథనంతిట్ట:** శబరిమలలో కొలువైన హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి సన్నిధానం ఈరోజు (నవంబరు 16) సాయంత్రం 5 గంటలకు తెరుచుకుంది. మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి శనివారం ఉదయం పంపా బేస్ వద్ద ఇరుముడి కట్టుకుని, ఆదివారం సాయంత్రానికి సన్నిధానం చేరుకున్నారు. పద్దెనిమిది మెట్లను అధిరోహించిన తర్వాత ఆయన శబరిమల సన్నిధానం ద్వారాలకు హారతి ఇచ్చి, ఆలయం తలుపులును తెరిచారు. ఆ వెంటనే.. 'స్వామియే.. శరణం అయ్యప్పా' అనే భక్తుల శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.

మండల పూజ సీజన్‌లో శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మౌలిక సదుపాయాలను కల్పించింది. అదేవిధంగా కేరళ వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వైద్య కళాశాల ప్రొఫెసర్లు మొదలు.. పీజీ విద్యార్థులను రంగంలోకి దింపి.. శబరిమల మార్గంలో ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంపాబేస్‌లో 24 గంటలూ పనిచేసేలా వైద్య కేంద్రం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వైద్య శిబిరాలు ఎక్కడెక్కడున్నాయి? భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? అనే అంశాలపై దీర్ఘకాలిక వ్యాధులు, కొమార్బిడిటీస్‌తో బాధపడే భక్తులు అత్యవసర స్థితిలో ఎవరిని సంప్రదించాలి? అనే అంశాలపై మళయాలంతోపాటు.. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో పైన పేర్కొన్న భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**ట్రెకింగ్ మార్గంలో..**

పంపాబేస్ నుంచి శబరిమల సన్నిధానం వరకు పలు చోట్ల అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సముద్రమట్టానికి ఎత్తులో వెళుతున్నప్పుడు శ్వాస ఇబ్బందులు ఎదురయ్యే భక్తుల కోసం ఆక్సిజన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో కొన్ని వైద్య కళాశాలలు బేస్ ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కార్డియాలజీ ట్రీట్ మెంట్, క్యాథ్ ల్యాబ్ ట్రీట్ మెంట్ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పంపాబేస్ వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. పంపాకు సమీపంలో ఉన్న అన్ని ఆస్పత్రులలో డీఫిబ్రిలేటర్లు, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు ఉంటాయని తెలిపారు. నీలక్కల్ బేస్ వద్ద పూర్తిస్థాయి ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. శబరిమల చరిత్రలోనే తొలిసారి పంపాబేస్, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. అటు అయ్యప్పస్వామి వంశస్తుల రాజ్యంగా పేర్కొనే పందలం వద్ద కూడా తాత్కాలిక డిస్పెన్సరీలు ఏర్పాటయ్యాయి. శబరిమలకు వచ్చే మార్గాల్లో అడూర్, వడసేరిక్కర, పథనంతిట్టల్లోనూ 24 గంటలు పనిచేసే ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయి.

**భక్తులకు ప్రభుత్వ సూచనలు**

ప్రస్తుతం వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న వారు తమ వైద్య రికార్డులను వెంట తెచ్చుకోవాలి

శబరి యాత్రకు కొద్దిరోజుల ముందు నుంచి నడక, తేలికపాటి వ్యాయామాలు చేయాలి

పంపాబేస్ నుంచి కొండను ఎక్కేప్పుడు వేగం పనికిరాదు. నిదానంగా కొండను అధిరోహించాలి. అవసరమైతే.. తరచూ విశ్రాంతి తీసుకోవాలి

కొండను అధిరోహించేప్పుడు అలసట, ఛాతీ నొప్పి రావడం, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా అనిపిస్తే.. తక్షణం వైద్య సాయం కోసం 04735 203232 నంబరుకు కాల్ చేయాలి

కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి

వివిధ వ్యాధులతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాల్లో లభించే చిరుతిళ్లను తినకూడదు

నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో పాములను పట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ విషకీటకాలు కరిస్తే.. వెంటనే 04735 203232 నంబరుకు కాల్ చేయాలి. తాత్కాలిక వైద్య శిబిరాల్లో పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి

## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది. పట్నాలోని గాంధీ మైదానంలో ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే.. ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం. బిహార్ అసెంబ్లీకి జరిగిన 18వ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ 202 సీట్లు గెలుపొంది అధికారాన్ని నిలబెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జాబితాను గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు ఎన్నికల సంఘం సమర్పించనుంది. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన రానుంది. ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు. ఆ తర్వాత రాజ్‌భవన్‌కు వెళ్లి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వనున్నారు. గెలుపొందిన ఎన్డీఏ అభ్యర్థులు సమావేశమై తమ కూటమి నాయకుడిని ఎన్నుకుంటారు. అందరూ అమోదించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. గత పదమూడు పర్యాయాలు బిహార్‌ను ఏలుతున్న నితీశ్ మరోసారి సీఎం కుర్చీలో కూర్చోవడం లాంఛనమే కానుంది.

**డబుల్ సెంచరీ**

యావత్ దేశం ఆసక్తికనబరిచిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. అధికారంలోకి రావాలనుకున్న మహాఘట్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేఏ 202 స్థానాల్లో గెలుపొందింది.. మరో 12 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మహాఘట్‌బంధన్ బలపరిచిన సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ విజయం సాధించారు. కానీ, ఆయనకు అధికారం మరోసారి కలగానే మిగిలింది. ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయనేతగా రాణించాలనుకున్న ప్రశాంత్ కిశోర్‌ను ఓటర్లు తిరస్కరించారు. ఇక చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి



**అమరావతి** : భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ ఫులే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## కూలిన రాతి గని..
## శిథిలాల కింద 15 మంది కార్మికులు

**సోనభద్ర:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోన్ భద్రలో గని కూలిపోయింది. శిథిలాల కింద 15 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఒక మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికి తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సోనభద్రలోని ఒబ్రా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిల్లీ మార్కుండి మైనింగ్ ప్రాంతంలో శనివారం రాత్రి ఆ ఘటన జరిగింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ పాటు రెండు ప్రైవేట్ కంపెనీల రక్షణ బృందాలు, ఒబ్రా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ బృందం రక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బద్రినాథ్ సింగ్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అదనపు పరికరాలు, యంత్రాలతో సహాయక చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ప్రమాద సమయంలో తొమ్మిది కంప్రెసర్లు పనిచేస్తుండగా, ప్రతి కంప్రెసర్ వద్ద ఒక్కొక్కరు విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## క్షమాపణలు చెప్పకపోతే
## చట్టపరమైన చర్యలు తప్పవ్..

టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చేసిన ఆరోపణలను పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ తోసిపుచ్చారు. రాజ్ భవన్‌లో ఆయుధాలు ఇస్తున్నారని చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు నిరాధారమని.. క్షమాపణలు చెప్పకపోతే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. సొంత రాష్ట్ర పోలీసులను నమ్మడం లేదా? దీని వెనుక అంతర్గత రాజకీయాలు ఉన్నాయా? అంటూ ఆయన ప్రశ్నించారు. రాజ్‌భవన్‌లో ఆయుధాలు కోసం వెతకడం అంటే అంధుడు చీకటి గదిలో నల్లపిల్లి కోసం వెతుకుతున్నట్లుగా ఉంటుందంటూ ఎద్దేవా చేశారు. రాజ్‌భవన్ ప్రజల కోసం తెరిచే ఉందని.. ఉదయం 5గంటల నుంచి సామాన్య ప్రజలు, పౌర సమాజం సభ్యులు, మీడియా రాజ్‌భవన్‌కు వచ్చి ఆయుధాలు ఉన్నాయో లేవో చూసుకోవచ్చన్నారు.

# పెరిగిన లోకేష్ ఇమేజ్



**విజయవాడ :** బీహార్ లో ఎన్డీఏ దూసుకెళ్లింది. జేడీయుతో పాటు బిజెపి భారీ విజయం దిశగా దూసుకు వెళ్తోంది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సంబరాల్లో మునిగిపోయాయి. ఏపీలో సైతం సందడి నెలకొంది. సరిగ్గా విశాఖలో పెట్టుబడుల సదస్సు ప్రారంభమైన వేళ.. బీహార్లో ఎన్డీఏ విజయం చంద్రబాబుతో పాటు లోకేష్ లో ఎనలేని ఆనందం నింపింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా ఈ గెలుపులో మంత్రి నారా లోకేష్ సైతం కీలక భాగస్వామి కావడం విశేషం. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రెండు రోజులు మంత్రి నారా లోకేష్ బీహార్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఎన్డీఏ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి లోకేష్ ప్రత్యేక ఆహ్వానం అందే అవకాశముంది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలుగా టిడిపి, జనసేన ఉండడంతో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సైతం బిజెపి పెద్దలు ఆహ్వానించే అవకాశం ఉంది. కానీ మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేక అతిథిగా భావించే ఛాన్స్ కూడా కనిపిస్తోంది.వాస్తవానికి సీఎం చంద్రబాబు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తానని ప్రకటించారు. కానీ ఇంతలో విశాఖ పెట్టుబడుల సదస్సు, ఆపై విదేశీ పర్యటనలతో ఆయన బిజీగా మారారు. బీహార్లో తెలుగు ఓటర్లు తక్కువే అయినా.. ఏపీలో నిర్మాణరంగంలో బీహార్ వాసులు ఎక్కువ. ముఖ్యంగా అమరావతి తో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో బీహార్ కార్మికులు ఎక్కువగా ఉంటారు. ఆపై రాష్ట్రంలో చాలా రంగాల్లో బీహార్ కార్మికులు పనిచేస్తుంటారు. ప్రస్తుతం ఏపీలో యూత్ ఐకాన్ గా ఉన్నారు లోకేష్. అనేక రకాలుగా తనను తాను ప్రూవ్ చేసుకొని నిలబడగలిగారు. అందుకే కేంద్ర పెద్దలు నారా లోకేష్ ను ఎన్నికల ప్రచారానికి పంపాలని చంద్రబాబును కోరినట్లు తెలుస్తోంది. వారి కోరిక మేరకు మాత్రమే బీహార్లో లోకేష్ పర్యటించారు. ఎన్డీఏ విధానాలు చెప్పడంతో పాటు ఏపీలో వన్ చాన్స్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చేసిన విధ్వంసాన్ని వారికి వివరించారు. బీహార్ కు అటువంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు. ఇవి అక్కడి ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది.ఇటీవల ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖ ఏర్పాటు కానుంది. ప్రపంచ ఐటి దిగ్గజ సంస్థలు సైతం వస్తున్నాయి. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోటీపడి మరి పరిశ్రమలను తెస్తున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిన తర్వాత జాతీయస్థాయిలో సైతం లోకేష్ పేరు మార్మోగిపోయింది. లోకేష్ ఇమేజ్ జాతీయస్థాయిలో పెరిగింది. అటు బీహార్ లో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షం నడుస్తోంది. ఈ తరుణంలో లోకేష్ ను ప్రచారంలో దింపడం ద్వారా ఎన్డీఏకు మద్దతు పెంచవచ్చు అన్న ఆలోచనలో పడ్డారు కేంద్ర పెద్దలు. లోకేష్ కు ప్రచారానికి పిలవగా ఆయన నాలుగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ నాలుగు ప్రాంతాల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించింది. దీంతో లోకేష్ కు మరింత పేరు వచ్చింది. జాతీయస్థాయిలో బిజెపి పెద్దలు సైతం లోకేష్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది.

**ప్రపంచాన్ని చుట్టేసిన లోకేష్**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖ మంత్రిగా కూడా కొనసాగుతున్నారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ వ్యవహరిస్తున్నారు. కానీ నారా లోకేష్ గత ఏడాదిన్నర కాలంగా కలవని పారిశ్రామికవేత్త లేరు. ఐటీ దిగ్గజ సంస్థల అధినేతలు లేరు. వాటి ఫలితాలు ఈ పెట్టుబడుల సదస్సులో కనిపించనున్నాయి. మంత్రి నారా లోకేష్ ఒకవైపు ప్రభుత్వ పాలన, తన శాఖ పనితీరు, టిడిపి రాజకీయ వ్యవహారాలు చూస్తూనే.. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ పారిశ్రామికవేత్తలతో భేటీకి అవకాశం ఉంటే.. అక్కడకు వెళ్లి ఏపీని ప్రమోట్ చేశారు. అమెరికాలో ఏకంగా గూగుల్ క్లౌడ్ హెడ్ తో సమావేశం కూడా అయ్యారు. ఆ సమావేశమే విశాఖ ఏఐ హబ్ గా మారేందుకు బీజం పడింది.ఒకసారి మంత్రి నారా లోకేష్ ను చూస్తే ఆయన తనను తాను మార్చుకునే తీరు ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఏపీ కోసం ఆయన అదే తరహా ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులతో పాటు పారిశ్రామికవేత్తలను ఆకర్షించడంలో సీఎం చంద్ర బాబు కంటే మెరుగైన పనితీరు కనబరుస్తున్నారు. ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ను హైదరాబాద్కు తీసుకురావడంలో చంద్రబాబు కృషి ఉంది. ఇప్పుడు లోకేష్ సైతం తనకంటూ అటువంటి ముద్ర కోసం ప్రయత్నాలు చేశారు. పారిశ్రామిక వర్గాలతో టచ్ లోకి వెళ్లిపోతున్నారు. అయితే ఆయన చేసిన ప్రయత్నాలు కొంతవరకు వర్కౌట్ అవుతూ వచ్చాయి. ఈరోజు పెట్టుబడులు, విశాఖకు వచ్చే దిగ్గజ పరిశ్రమలు, వారితో జరిపే చర్చల్లో లోకేష్ పనితీరు బయటపడనుంది. లోకేష్ తనను తాను మార్చుకున్న తీరు.. పాలనలో తాను వ్యవహరిస్తున్న తీరు మాత్రం ఆయన రాజకీయంగా బలపడేందుకు ఎంతగానో దోహదం చేయనుంది. ప్రతి మనిషి నిశితంగా ఆయనను గమనిస్తున్నారు. ఒకప్పుడు విమర్శించే వారు సైతం సానుకూలంగా చూస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులు సైతం అంతర్గత చర్చల్లో లోకేష్ పని తీరును మెచ్చుకుంటున్నారు. ఎందుకంటే ఆయనకు కావాల్సింది ఏముందిమంత్రి నారా లోకేష్ ఇప్పుడు బహుళ పాత్ర పోషిస్తున్నారు. రాజకీయాల్లో తనకంటూ ఒక మార్కు చాటుకున్నారు. పాలనలోనూ తనదైన పాత్రను పోషిస్తున్నారు. ఏపీ భవిష్యత్తు కోసం చాలా రకాలుగా ఆలోచనలు చేస్తున్నారు. ఒక బాధ్యతాయుతమైన పాత్రతో ముందుకు సాగుతున్నారు. అసలు రాజకీయాలకి పనికిరాడు అని ముద్రవేశారు. చంద్రబాబుకు తగిన తనయుడు కాదని నిర్ధారించేశారు. కానీ ఆ చిక్కుముళ్లను, అవమానాలను తట్టుకుని నిలబడ్డారు నారా లోకేష్. ఒక్క మాటలో చెప్పాలంటే విశాఖ పెట్టుబడుల సదస్సు ఒంటి చేత్తో నడిపించే శక్తిగా మారారు లోకేష్. తప్పకుండా విశాఖ సదస్సు గేమ్ చేంజర్ గా నిలిచే అవకాశం ఉంది

# డ్రోన్ ట్యాక్సీలు...

**కర్నూలు :** ఏపీవాసులకు సీఎం చంద్రబాబు శుభవార్త వినిపించారు. ఏపీలో త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. విశాఖ సీఐఐ సదస్సులో మాట్లాడిన చంద్రబాబు.. డ్రోన్ ట్యాక్సీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు వర్చువల్గా శంకుస్థాపన జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ.. తిరుపతి, సత్యసాయి జిల్లాలలో స్పేస్ సిటీలను అభివృద్ధి చేయనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఏపీని పెట్టుబడులకు గేట్ వేగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు సీఐఐ సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అలాగే 2,500 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. ఏపీ ప్రభుత్వం టెక్నాలజీ రంగం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఏరో స్పే?స్, డ్రోన్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్న సంగతిని చంద్రబాబు వివరించారు. మరోవైపు చంద్రబాబు ప్రకటన తర్వాత డ్రోన్ ట్యాక్సీ అంటే ఏమిటనే దానిపై చర్చ మొదలైంది.డ్రోన్ ట్యాక్సీ అనేది ఓ ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్. ఇది రిమోటెడ్గా లేదంటే స్వయంగా పనిచేస్తుంది. డ్రోన్ ట్యాక్సీ సాయంతో ప్రయాణికులను, సరుకులను రవాణా చేస్తుంటారు. డ్రోన్ ట్యాక్సీనే ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వెహికల్ అని పిలుస్తుంటారు. రవాణాకు వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందించేందుకు ప్రపంచంలోని పలు దేశాలు ఈ డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తున్నాయి. చైనా వంటి కొన్ని దేశాలలో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.మరోవైపు డ్రోన్ టాక్సీలు హెలికాప్టర్ల మాదిరిగానే



పనిచేస్తాయి. అయితే పైలెట్ సాయం లేకుండానే తక్కువ దూరం ప్రయాణాలకు ఇవి ఉపయోగపడుతుంటాయి. ప్రయాణికులకు ఒకచోట నుంచి మరోచోటకు వేగంగా తీసుకెళ్లటంలో డ్రోన్ ట్యాక్సీలు ఉపయోగపడుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలకు కూడా చెక్ పెట్టొచ్చని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. విశాఖపట్నం సీఐఐ సదస్సు వేదికగా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా వర్చువల్గా ఈ కార్యక్రమం జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని నిర్మించనున్నారు. మొత్తంగా 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం జరగనుంది. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో టెస్టింగ్–సర్టిఫికేషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తారు.అలాగే 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చేలా సౌకర్యాలు కల్పిస్తారు. ఇక తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. స్పేస్ సిటీ వలన 10 సంవత్సరాలలో రూ.25వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా. అలాగే 35 వేల మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఈ డ్రోన్ సిటీ , స్పేస్ సిటీలకు కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరారు.

## చంద్రబాబుకు గుడివాడ అమర్నాథ్ కౌంటర్

సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో మూడు సార్లు ఇలానే సీఐఐ సదస్సులు నిర్వహించారు. 2014–19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు. మొత్తం మీద 35వేలకోట్లు మాత్రమే రూపాంతరం చెందాయి. వచ్చాయి. లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతకి లేని పోని ఆశలు పెట్టి నమ్మించి మోసం చేశారు. మా ప్రభుత్వంలో సదస్సు నిర్వహించాం. కానీ పారదర్శంగా ఎంవోయూలు కుదుర్చుకోవాలని వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సీఐఐ సదస్సులో కొత్తగా ఏం తీసుకొచ్చారో క్లారిటీ ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు.



## సంపద సృష్టి లేక తిరోగమనంలో ఏపీ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పనితీరును గమనిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనపడతాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి కేవలం 7.03% మాత్రమే ఉంది. 2025–26లోనైనా రాష్ట్రం ఆర్థికంగా కోలుకుంటుందని చాలామంది ఆశించారు. కానీ, కాగ్ విడుదల చేసిన గణాంకాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా, మూలధన పెట్టుబడులు కూడా గణనీయంగా తగ్గిపోతుంది. అయినప్పటికీ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ ఎలా ప్రచారం చేస్తారు?. 2024–25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్డీపీ వృద్ధిని 12.02%గా ప్రభుత్వం ప్రకటించింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆ వృద్ధిని 17.1%గా లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఫలితాలు దారుణంగా ఉన్నట్లు కాగ్ నివేదికలే తేల్చి చెప్తున్నాయి. సంపద సృష్టి లేకపోవటంతో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. కానీ, అభివృద్ధిలో వేగంగా పరుగులెత్తుతోందంటూ ఎలా మాట్లాడతున్నారు?' అని ప్రశ్నించారు.

## క్రెడిట్ అంతా వారిదే

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్పై ప్రశంసలు కురుస్తున్నాయి. కాగా, సమ్మిట్ విజయవంతం కావడంపై తాజాగా మంత్రి అనగాని స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. 'ఏపీని పెట్టుబడుల హబ్గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారు. పెట్టుబడులను ఏపీకి తేవడంలో చంద్రబాబు మరోసారి తన సత్తా చాటారు. మూడు ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుండడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు రావడం ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడమనేది పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వెళ్లడం.. ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం. సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించింది. ప్రతి జిల్లాకూ పరిశ్రమలను తీసుకొచ్చారు. విశాఖలో సదస్సు జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారు' అని కొనియాడారు.

## కీలక మలుపులు తిరుగుతున్న పరకామణికేసు



**తిరుమల :** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక ఫిర్యాదుదారు సతీష్ కుమార్ అనుమానాస్పదంగా చనిపోయారు. ఆయన మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్ఓ). ఈ ఘటన నవంబర్ 13, 2025న జరిగింది. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి గ్రామం వద్ద రైల్వే ట్రాక్ మీద ఆయన మృతదేహం దొరికింది. సతీష్ కుమార్ వయసు 45 సంవత్సరాలు. తిరుపతి సమీపంలో నివసించేవారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉదయం 7 గంటల సమయంలో స్థానికులు మృతదేహాన్ని చూశారు. రైలు ఢీకొని చనిపోయినట్లు కనిపించినా, శరీరంపై గాయాలు అసహజంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తాడిపత్రి పోలీసులు అనుమానాస్పద మరణం కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్మార్టంకు తరలించారు. ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోంది. కుటుంబ సభ్యులు ఆత్మహత్య కాదని, హత్యే అని చెబుతున్నారు. పరకామణి చోరీ కేసు 2023 ఏప్రిల్లో మొదలైంది. భక్తులు సమర్పించిన బంగారు, నగలు, విదేశీడాలర్లను రవికుమార్ అనే పెద్దజీయర్ మఠం ఉద్యోగి దొంగిలిస్తూండగా పట్టుకున్నారు. ఆయనపై సతీష్ కుమార్ మొదటి ఫిర్యాదు చేశారు. పెద్ద జీయర్ మఠం గుమస్తా రవి కుమార్ 920 అమెరికన్ డాలర్లు దొంగిలిస్తూ దొరికిపోయారని కేసు నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రవికుమార్ తో లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్నారు. దొంగతో రాజీ చేసుకోవడం ఏమిటన్న విమర్శలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2025 అక్టోబర్లో హైకోర్టు ఆదేశంతో సీఐడీ దర్యాప్తు మొదలైంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో బృందం విచారణ ప్రారంభించారు. రవికుమార్ ఆస్తులను కొన్ని టీటీడీ పేరన రిజిస్టర్ చేసి..మిగతా పెద్ద మొత్తంలో ఆస్తులను ఇతర వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ అధికారులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సతీష్ కుమార్ను నవంబర్ 6న తిరుపతి పద్మావతి అతిథి గృహంలో విచారించారు. మరోసారి హాజరు కావాలని నోటీసు ఇచ్చారు. ఆ తర్వాతే ఆయన చనిపోయారు. దీంతో హత్య అనుమానం పెరిగింది. సతీష్ మొబైల్, వాహనం ఇతర విషయాలను సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నారు.సతీష్ కుమార్ ను ఎవరైనా హత్య చేశారా.. పరకామణి కేసులో ఆయన ఎవరి ఒత్తిడితో రాజీ చేసుకున్నారు.. రవికుమార్ ఆస్తులను ఎవరెవరు రాయించుకున్నారన్నది ఆయనకు తెలిసే అవకాశం ఉంది. ఒత్తిడి చేసిన పెద్దలే.. అసలు నిందితులు అవుతారు. ఆ విషయాలన్నీ? సతీష్ కుమార్ బయట పెడితే.. కేసు చిక్కుముడి వీడిపోతుంది. ఇలాంటి సమయంలో ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం సంచలనంగా మారింది

**మారిన నగరవాసుల అభిరుచి**

**వారాంతంలో ఆహ్లాదం, ఆరోగ్యం వైపు అడుగులు**

నేటి కాలంలో పని ఒత్తిడి, తీరికలేని జీవనశైలి కారణంగా ప్రతి ఒక్కరు సతమతమవుతున్నారు. వివిధ కారణాల వల్ల ప్రశాంతతను కోల్పోతున్నారు. దీంతో అందులోంచి బయట పడేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వారాంతాలను తమ అభిరుచికి అనుగుణంగా మార్చుకుంటున్నారు. ఒకప్పుడు వారాంతమంటే విశ్రాంతి తీసుకునే రోజు ఉండేది. లేకపోతే మహా అయితే సినిమాలకు కుటుంబంతో లేదా మిత్రులతో వెళ్లేవారు. మరికొద్దిమంది గోదావరి ఒడ్డున కూర్చుని నది, ప్రకృతి అందాలను ఆస్వాదించేవారు. క్రమక్రమంగా కాలం పరిణామం చెందుతూ వచ్చింది. మరిప్పుడో అడుగడుగునా యువత, మధ్యవయస్కులు వారాంతం రాగానే వారి లక్ష్యం ఆహ్లాదాన్ని అన్వేషించడమే. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వారి అలవాట్లను మార్చుకుంటున్నారు. ఆదివారం వస్తే కుటుంబ సభ్యులు, స్నేహితులు కొత్త అందాలకు అన్వేషిస్తున్నారు. ఒకప్పుడు బడ్జెట్ చూసుకునే ప్రజలు ఇప్పుడంతా ఆహ్లాదం వైపు అడుగులు వేస్తున్నారు. ఆహ్లాదం వైపు అడుగులు: ఆధునిక జీవనశైలికి అనుగుణంగా నగరంలో పలు వాణిజ్య, పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నారు. విలాసవంతమైన హెూటళ్లతోపాటు పాత రుచులనే కొత్తగా పరిచయం చేస్తున్నారు. తెల్లవారుజామున బిర్యానీ వంటివాటిని ఆస్వాదిస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ఏవీఏ రోడ్డు, జేఎన్రోడ్డు, కంబాలచెరువు తదితర ప్రాంతాల్లోని హెూటళ్లలో పబ్ కల్చర్ను ఆస్వాదిస్తున్నారు.
ట్రెండ్?కు అనుగుణంగా: వారాంతాల్లో షాపింగ్కు విపరీతమైన క్రేజ్ ఉంది. దానికి తగ్గట్లుగా నగరంలో 20కిపైగా మాల్స్ ఉండగా అందులో కొన్నిచోట్ల పిల్లలకు ప్లేజోన్లు సైతం ఏర్పాటు చేశారు. వారాంతాల్లో మాత్రమే ఏర్పాటయ్యే మార్కెట్లూ ఉన్నాయి. రూఫ్టాప్ కెఫేలు, రివర్ వ్యూ రెస్టారెంట్లకు నగరంలో కొదవలేదు. ప్రధానంగా దానవాయిపేట, ఏవీఏ రోడ్డు, తిలక్రోడ్డు, జేఎన్రోడ్డు, ప్రకాశంనగర్ తదితర ప్రాంతాలలో కాఫీ, టీ కెఫేల్లో అందమైన అలంకరణలను చేసి సెల్ఫీ హబ్లుగా వీటిని మారుస్తున్నారు.పర్యటకానికి మన్యం అనుకూలం: నగరం నుంచి మన్యం ప్రాంతానికి వారాంతాల్లో సుమారు 5–8 వేల మంది వెళ్తున్నారని అంచనా. మంచు సోయగాలు, ప్రకృతి అందాలు, జలపాతాలను వీక్షించేందుకు పోటీపడుతున్నారు.

# భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి..ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలురు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు ఆదివారపుపేట గంగానమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ఆదివారపుపేట గంగానమ్మ జాతర జరుగుతున్న ప్రాంతాన్ని ఆదివారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సందర్శించారు. గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన ప్రజలను భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ గంగానమ్మ తల్లి ఆశీస్సులతో ఏలూరు ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్య ఆనందాలతో ఉండాలని కోరుకుంటున్నాట్లు ఎంపి తెలిపారు. అనంతరం అక్కడకు వచ్చిన మీడియాను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు పార్లమెంట్ పరిధిలో గత ఏడాదిన్నరగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 12 ఆర్వోబీలు, రోడ్లు నిర్మిస్తున్నామని, ఏలూరు ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు గట్టి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి ఏలూరు ప్రాంతం ఎంతో అనువైనదిగా గుర్తించామని ఇటీవల నూజివీడు దగ్గర ఒక ఇండస్ట్రీకి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. కొద్ది రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు ఏలూరుకు రాబోతున్నాయని అలాగే పోలవరం ప్రాంతంలో కూడా ఒక భారీ పరిశ్రమను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాలో మహిళల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, తప్పిపోయిన బాలికలు, మహిళల ఆచూకీ కనిపెట్టేందుకు ఆధునిక సాంకేతికత ఉపయోగించి పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



## యాదవ కార్తిక వనభోజనాలలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు, సాంప్రదాయ వృత్తులతో పాటు యాదవులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో యాదవ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. అన్ని కులాలతో సఖ్యతగా ఉంటూనే, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఏలూరు పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుంటాననని, గత ఏడాదిన్నరగా రైతులు, యువత, రోడ్లు, ఆర్వోబీలు, రైల్వే మరియు పరిశ్రమలతో ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి ఏపీడబ్ల్యూజేఎఫ్ మీడియా మిత్రులు వన సమారాధనకు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వి అప్పారావు, ప్రత్యేకంగా ఆహ్వానించిన పోలవరం ఎమ్మెల్యే, చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి (శుభోదయం న్యూస్):



జీలుగుమిల్లి ఏపీడబ్ల్యుఎఫ్, జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 23న సోది మెల్ల గ్రామం త్రిమూర్తులు, పామాయిల్ తోటలో జరిగే వన సమారాధనకు జిల్లా వ్యాప్త ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సోదరులు వనభోజనాల కార్యక్రమానికి మండలంలోని జర్నలిస్ట్ సోదరులందరూ తరలిరావాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్వి అప్పారావు మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టి బొమ్మ శ్రీను.బొంతు రామారావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు జిల్లావ్యాప్తంగా ప్రతి ఏడాది ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసే వన సమారాధనకు పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజును, ఆహ్వానించేందుకు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ బృందంతో కలవడం జరిగింద. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జబీర్ కార్యదర్శి హరీష్ మాట్లాడుతూ రోజువారి దయనందన జీవితంలో క్షణం తీరిక లేకుండా వృత్తి నిర్వహించే జర్నలిస్టులకు వన సమారాధన ఎంతో సంతోషాన్ని కలుగజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు అందరూ తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు నారాయణ. ప్రదీప్.జీలుగుమిల్లి ఏపీడబ్ల్యూజేఎఫ్ సహాయ కార్యదర్శి కొప్పుల సాయి తదితరులు ఉన్నారు.

## ఒక కోటి 50 లక్షల రూపాయలతో మూడు మంచి నీళ్ల ట్యాంకులకు నిర్మాణం

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ నిధులుతో పరింపూడి పంచాయతీలో భవిష్యత్తులో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా ఒక్కొక్క ట్యాంకు రూ 53 లక్షలతో 1లక్ష ఇరవై వేల లీటర్ల కెపాసిటీ గల 3 వాటర్ ట్యాంకులను నిర్మించడం జరుగుతుందనీ 1పరింపూడి ఎస్సీపేట తారక రామా నగర్ లకు 2 ఐదు ఆరు వార్డులకు ఒకటి 3 అశోక్ నగర్ ఏరియాలో సగభాగానికి ఒకటి నిర్మించడం జరుగుతుందని జనవరి నెల ఆఖరిలోగా ఎంపీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని రాబోవు 50 ఏళ్ల వరకు పరింపూడి పంచాయతీకి మంచినీటి కొరత ఉండదని సర్పంచ్ శ్రీమతి ముప్పిడి విజయకుమారి తెలిపారు గతంలో పరింపూడి ఎస్ సి పేటలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేయడం జరిగిందని కాలయాపన వల్ల మిగతా రెండు ట్యాంకుల నిర్మాణ నిధులు క్యాన్సిల్ అయ్యే పరిస్థితి రాగా సర్పంచ్ తో పాటు కూటమి నాయకులు జనసేన పట్టణ అధ్యక్షులు శ్రీ మాదేపల్లి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులతో మాట్లాడి మిగతా రెండు ట్యాంకులు కూడా నిర్మించటానికి చర్యలు తీసుకోవడం వల్లే ట్యాంకుల నిర్మాణం జరుగుతుందని స్పందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ట్యాంకుల నిర్మాణ పనులను



పర్యవేక్షించిన కూటమి నాయకులు శ్రీమతి గంగిరెడ్ల మేగలాదేవి శ్రీ మాదేపల్లి శ్రీనివాస్ శ్రీ సుంకర ప్రసాద్ వార్డు నెంబర్లు మలిశెట్టి కేసుబాబు శ్రీ రాచూరి మదన్ ఏలేటి భాస్కర్ గొలిశెట్టి ప్రసాద్ మాదుగుల సువార్త నాయకులు శ్రీ ఏపూరి సతీష్ శ్రీ మట్ట శ్రీనివాస్ శ్రీ నక్క బాబి గొలిశెట్టి సూరిబాబు శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా కాపు వన సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో శెట్టి వారి గూడెం రోడ్ లోని మామిడి తోట నందు శ్రీకృష్ణదేవరాయ చింతలపూడి పట్టణ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో కాపు కార్తీకమాస వనభోజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మరియు రెడ్డి అప్పలనాయుడు చిన్నమిలి వెంకటరాయుడు ఏఎంసి చైర్మన్ దుర్గా పార్వతి మధుబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా చింతలపూడి కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనభోజన కార్యక్రమాలు ఒక కుటుంబం లాగా అందరూ సమిష్టిగా ఒక వద్దకు చేరుకొని ఒకరోజు ఉల్లాసంగా ఉత్సాహంగా గడపటానికి అనువుగా ఈ కార్తీకమాసం వన సమారాధన ఉపయోగపడుతుందని



అలాగే కాపులందరూ కూడా కలిసిమెలిసి ఉంటూ కులాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు మన కులాన్ని కాపాడుకుంటూ ప్రతి కులాన్ని గౌరవిస్తూ జీవనం సాగించాలని మనమందరం ఒకటే అన్న భావన ప్రతి ఒక్కరులోనూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, కొత్తపూడి శేషగిరి రావు, తోట శివ నాగరాజ (నాని) , మంచినపల్లి రాఘవేంద్రరావు, ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), తోట పూర్ణచంద్రరావు, కోట శ్రీనివాస్, బొల్లం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలు మేజరు పంచాయతీ చెంచులక్ష్మిపురంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన అల్లూరు మండల పరిషత్ అధ్యక్షురాలు శశిరేఖ వివాహ వేడుకలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. దర్శిగుంట వెంకయ్య, కస్తూరి గార్ల కుమార్తె అయిన శశిరేఖ-రవి వివాహం గ్రామ ప్రజలు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షించారు.పై కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడుమాలెపాటి నాగేశ్వరరావు, నాగులవరం పి.ఎ.సి.యస్ చేర్మేన్ చిలకపాటి వెంకటేశ్వర్లు కండ్లగుంట మధుబాబు నాయుడు కావలి ఎ.యం.సి. డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ పార్టీనాయకులు గోచిపాతల సంజయ్, బోగిరి ప్రభాకర్, టీచర్ బుద్దయ్య, పులివెందల వినోద్, ఎండ్లూరి నాగేంద్రబాబు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## న్యాయవాది పోకల రామారావు పుట్టినరోజు పేదలకు అన్నదానం

ఒంగోలు, (శుభోదయం న్యూస్):



సీనియర్ న్యాయవాది పోకల వెంకటరామారావు జన్మదినోత్సవం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మంచి మనసు దాతృత్వం కలిగిన పోకల రామారావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ చేయడం శివం శరణాలయంలో వృద్ధులకు మూడు పూటలా పౌష్టిక ఆహారంతో భోజనం ఏర్పాటు చేయడం శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలో అనాధలకు యాచకులకు 300 మందికి పైగా అన్నదానం చేయడం మానవత్వంతో కూడిన మంచి సేవా కార్యక్రమం అని తెలిపారు.వారికి శి వం ఫౌండేషన్ తరపున జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ధనవంతులు మీ కుటుంబాలలో ముఖ్యమైన రోజుల్లో పేదలకు ఆర్థికంగాఅండగా ఉండాలని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో ప్రవీణ్ మరియు శివం శరణాలయం లోని వృద్దులు పాల్గొని పోకల రామారావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గుక్కెడు మంచినీళ్లు పోయండి మహా ప్రభు తుక్కులూరి కాలనీ ప్రజల ఆవేదన

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీ లోని తుక్కులూరి కాలనీ ప్రజలు గత కొన్ని రోజుల నుండి మంచి నీళ్లు లేక కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కొద్దిరోజుల క్రితం మంచినీళ్ల మోటర్ పాడైపోయింది. దాన్ని రిపేరు నిమిత్తం తీసుకెళ్లి ఇంతవరకు బిగించలేదు. మంచినీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నట్టు తుక్కులూరు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ సిబ్బంది మంచినీటి ట్యాంకర్ తో వాటర్ సప్లై చేసిన అందటం లేదని, నగర పంచాయతీ వారికి ఎన్ని సార్లు చెప్పినా దీనిపై సరైన దృష్టి పెట్టడం లేదని దీనిపై అధికారులు స్పందించి తుక్కులూరు కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యాన్ని కలగజేయాలని అక్కడి కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాగి తీగలే ధ్యేయంగా చింతలపూడి మండలంలో పలు దొంగతనాలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి రాగి తీగలను ఎత్తుకు వెళ్లారు ఇటీవల కాలంలో మండలంలో ని పలు గ్రామాల్లో తరచూ రాగి తీగల చోరీ జరుగుతుందని నిర్మానుష ప్రాంతాల్లో ఉన్న మోటార్ల ట్రాన్స్ఫార్మర్లు ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని దొంగల నుండి రక్షణ కల్పించాలని దొంగల వలన పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన పరుస్తున్నారు కనుక తక్షణమే అధికారులు స్పందించి రాగి తీగ దొంగల నుండి మమ్ములను కాపాడాలని వేడుకుంటున్నారు

## పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు అనం మరెడ్డి సుబ్బారావును సత్కరించుకున్న జర్నలిస్టులు


ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు అన్నం రెడ్డి సుబ్బారావు ను ప్రముఖ సోషల్ వర్కర్ ముప్పిడి చిన్నబాబు, సుబ్బారావు ఇంటి వద్ద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్న బాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనేక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటిని పరిష్కరించడంలో పాత్రికేయ వృత్తి ఎంతో ప్రధానమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మట్ట శ్రీను, టిడిపి నాయకులు గున్నేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# కళాకారులు ఐకమత్యంగా ఉండి అభివృద్ధి చెందాలి రవీంద్రారెడ్డి





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకత్వ సమీపంలో ఉన్న వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులంతా ఏకమై మన పోరుమామిళ్ల ప్రాంతంలో సమావేశం కావడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మన ప్రాంతవాసి చెక్కభజన గురువు కందుల రవి కుమార్ ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. అతని ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా కళా రంగాన్ని నమ్ముకొని చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అన్నారు. ఇదే ఉత్సాహంతో కళాకారులంతా ఐకమత్యంగా ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. జానపద కళాకారులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ బలిజ కుటుంబీకుల వన భోజన కార్యక్రమం







బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ పట్టణంలో కార్తీక మాసం సందర్భంగా బలిజ కుటుంబీకులు అందరూ వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు నాయకులు అందరూ పాల్గొని కులుకు భజన కార్యక్రమాలు డాన్స్ ప్రోగ్రామ్స్ మొదలైన ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకట సుబ్బయ్య కొర్రపాటి సురేంద్ర కొంకుల వెంకటరమణ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ పెరుగు వెంకటసుబ్బయ్య మాది పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు రవి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు దగ్గం నాగార్జున మొదలైన వారు పాల్గొన్నారు..

# మొదలు పెట్టి వదిలేయడానికి ఇక్కడ వైసీపీ కాదు టిడీపీ మొదలు పెట్టా మంటే వదలి పెట్టే ప్రశక్తే లేదు





ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):

శతాబ్దాల చరిత్ర కలిగిన కోనేరు పునరుద్దరణ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఇక్కడ తగ్గేదెల్యా శతాబ్దాల చరిత్ర కలిగిన యర్రగొండపాలెం శివాలయం వద్దనున్న పురాతన కోనేరు పునరుద్దరణకు కంకణం కట్టుకొని ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ శ్రేణులు చెబుతున్నాయి పునరుద్దరణ కార్యక్రమం జరుగు తుండగానే కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణం లోని పడమటి శివాలయం కోనేరు వద్ద కార్తీక పౌర్ణమి దీపారాధనను ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఎంతో చరిత్రకలిగి కోనేరు ఎన్నో ఎళ్ళ తరువాత ఇలా పూ జలకు నోచుకోవాడం శుభ తరుణమని ఆలయ పూజరులు పెర్కోన్నారు.. శతాబ్దాల చరిత్రకలిగిన పడమటి శివాలయం కోనేరు ఎన్నో ఎళ్ళుగా శిధిలమై ఉండటం తెలిసిందే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ క్రృషితో పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లిఖార్జున నేత్రుత్వంలో పూడిక తీత పనులతో తొలిఅడుగు వేసారు అయితే కార్తీక మాసం జాతరనాటికి కోనేరును పూర్తిగా పునరుద్దరించి భక్తులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చి ఉన్నారు ఇచ్చిన హామీ వర్షాలతో పాటు మొంథా తుఫాను కారణంతో పనులకు ఆటంకం కలిగి ముందుకు సాగక పోవాడంతో వార్షిక జాతర కార్తీక మాసం నాటికి ప్రారంభించలేక పో యామని ఆపార్టీ వారు చెబుతున్నారు... అయితే కోనేరుప నులకు బ్రేక్ పడటంతో గత ప్రభుత్వంలో అప్పటి ఆనాటి మంత్రి ఎంతో అట్టహాసంగా ప్రారంభించి పునరుద్దరకు పూనుకోలేదో కూటమి ప్రభుత్వంలో కూడ అదే తంతు జరుగు తుందనే ప్రచారం పట్టణం జరుగుతుంది దాంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విమర్శలకు సవాల్ చేస్తూ కోనేరు పునరుద్దరణ పనులు అపే ప్రశక్తే లేదని తెలిపేందుకే కూటమి నేతలతో కార్తీక పౌర్ణమి సంబరాలను కోనేరు కేంద్రంగా నిర్వహించడం జరిగిందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే ఏపని చెయలన్న నిబద్దతతో పూర్తి చెస్తామని ఆనిబద్దత ఉండటం వల్లే పూడిక తీత పనులతో పునరుద్దరణకు తొలి అడుగు వేసామని వైసీపీలా గా పునరుద్దరణ పేరుతో కోనేరులో నిండుకున్న చెత్తను పంచాయితీ వారి ద్వారా తొలగించి పునరుద్దరణ పేరుతో రాజకీయం చెయలేమని పెర్కోన్నారు ఆనాడు నియోజక వర్గంలో మంత్రి అయి ఉండికూడ అపారమైన నిధులు విడుదల చెసి బాగు చెయవలసిన కోనేరును గాలికొదిలేసా రని అలాంటివారి మాటలకు ఎక్కడ విశ్వసనీయత ఉంటుం దని తెలిపారు. కోనేరును కూటమి ప్రభుత్వహయాంలో పునరుద్దరణ గావించి ఇటు శివాలయం అటు ఆంజనేయ స్వామీ ఆలయాలకు మద్యనున్న కోనేరును పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తేవాడం ఖాయంగా జరుగు తుందని పెర్కోన్నారు పడమటి శివాలయంలోని శివుడు అందరికీ సంబంధించిన దేవుడని, ఈ కోనేరు ఆలయ ఆస్తి అని ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని తెలిపారు. పునరుద్ధరణ పనులకు పట్టణ ప్రజలు సహాకరించాలని కోరారు.

# రైతుల కష్టాలపై దృష్టి సారించండి

బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలు మండలంలోని రైతులు వరి నార్లు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమైనప్పటికీ సోమశిల కాలువకు నేరు విడుదల చేయని కారణంగా సకాలంలో వరి నాట్లు వేయలేక పోతున్నారని సోమశిల జలాశయంలో నీటిని వృధాగా సముద్రంలోనికి విడిచి పెడుతున్నారని సకాలంలో వరి నాట్లు వేయలేకపోతే దిగుబడి తగ్గడంతో పాటు గిట్టుబాటు ధర కూడా రాక రైతు నష్టపోవాల్సి వస్తుందని స్థానిక శాసనసభ్యులు రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని తక్షణం నీటిని విడుదల చేయాలని బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు అన్నాడు ఆదివారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపాలనలో ఆర్.బి కేల ద్వారా వరి విత్తనాలు చిరుధాన్యాల విత్తనాలు పలుమార్లు సరఫరా చేశామని ప్రభుత్వం చొరవ చూపి నాణ్యమైన వరి విత్తనాలు రైతులకు సరఫరా చేయాలని లేదంటే దళారులు రైతులకు నాసిరకం విత్తనాలు అంటగట్టే ప్రమాదం ఉందన్నారు పై కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లారెడ్డి మోహన్ రెడ్డి మేకల శ్రీనివాసులు ఏకే సుందరరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు



## 58వ గ్రంథాల వారోత్సవాలు

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి.బెళగల్లో గ్రంథాలయము నందు 16-11-2025లో తేదీన గ్రంథాలయ ఉద్యమ కారులైన అయ్యంకి వెంకటరమణయ్యని స్మరించుకుంటూ పూలమాల సమర్పించారు.ఈ సందర్భంగా ఎసి ,బీసీ హాస్టల్ విద్యార్థులకు గ్రంథాలయ అభివృద్ధి గురించి పరీక్ష పెట్టడం జరిగింది .ఇందులో గ్రంథాలయ అధికారి బి వెంకటరమణ ఘనంగా నిర్వహించారు.

## గుర్తు తెలియని శవం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి.బెళగల్ మండలంలో ముడుమాల గ్రామ సమీపంలో గల తుంగభద్ర నది ఒడ్డున ఒక గుర్తు తెలియని మగ శవం ఉన్నదనే ఫిర్యాదు మేరకు సి.బెళగల్ పోలీస్ స్టేషన్ నందు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు ,మృతుడి పొడవు 172 సెంటీమీటర్లు ఉన్నది మృతుడి యొక్క శరీరం పూర్తిగా నశింపబడి ఉన్నది అందువలన కర్నూల్ నుండి ఫోరెన్సిక్ ప్రొఫెసర్ బ్రహ్మాజీ డాక్టర్ సంఘటన స్థలమునకే వచ్చి పోస్టుమార్టం నిర్వహించడం జరిగినది మృతుడి యొక్క ఎడమ భుజము పై (ఎస్ ,యు) అను ఇంగ్లీష్ అక్షరములు కలవు ఎవరికైనా మృతుడు యొక్క సమాచారం గురించి తెలిస్తే దయచేసి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించవలసిందిగా కోరడమైనది అని సి బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యు వేణుగోపాల్ రాజు తెలియజేశారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్)



సి బెళగల్ మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో నేరస్తులుగా ఉన్న రౌడీ షీటర్ లకు పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు పాల్పడరాదని హెచ్చరిస్తూ గ్రామాలలో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా నడుచుకోవాలని తెలియజేస్తూ నేరాలకు పాల్పడితే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యు వేణుగోపాల రాజు తెలియజేశారు.

## వట్లూరులో నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదపాడు మండలం, రిపోర్టర్ వన్నెకూటినవీన్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో సీతాపురం పుట్టా మహేష్ ఇంటి వద్ద ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు జిల్లా ఎంపీ పుట్టా మహేష్ మాట్లాడుతూ పార్టీపై పార్టీ కేడర్ ప్రశంసలు కురిపించారు రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి న్యాయం జరగాలని బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటామని ఈ సభ ముహూర్తం గా ఆయన తెలిపారు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ వట్లూరులో తను చేసిన అభివృద్ధి పనులను గురించి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ అందరికీ అండగా ఉంటుంది కార్యకర్తల్లో ఏప్పుడు పార్టీ వెన్నంటే ఉండే ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):





జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి నుండి పుట్లగట్ల గూడేం హెచ్పి పెట్రోల్ బంక్ వరకు రెండు కిలోమీటర్ల మేర 10,30 కోట్ల రూపాయలతో తడికలపూడి రెండు కిలోమీటర్లు కామవరపుకోట రెండు కిలోమీటర్లు మొత్తం ఆరు కిలోమీటర్లు నూతన రోడ్డు నిర్మాణానికి దేవులపల్లి లో శంకుస్థాపన చేసిన ఏలూరు పార్లమెంటు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, శంకుస్థాపన చేసి రోడ్డు పనులు ప్రారంభించారు.

## బుద్ధం గ్రామదేవత పలాలమ్మ తల్లి గుడార అంకమ్మ తల్లికి సముద్ర స్నానం ప్రత్యేక పూజలు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్ధం గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత పలాలమ్మ తల్లి గుడార అంకమ్మ తల్లిని ప్రతి కార్తీక మాసంలో సముద్ర స్నానానికి తీసుకువెళ్లి అమ్మవార్లకి రంగ రంగ వైభవంగా ఒత్తులు విరిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో గ్రామ దేవతను గుడార అంకమ్మ తల్లిని సముద్ర స్థానానికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు ఈ రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలని ఈ పూజలు నిర్వహిస్తారు, అదేవిధంగా పూజారి మాట్లాడుతూ అమ్మవారు దీవెనలు అందరికీ ఉండాలని మనస్పూర్తిగా కోరారు, ఈ కార్యక్రమంలో ఉప్పాల వారి పెద్దలు ఆడపడుచులు అనేకమంది పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం వేగేసిన నరేంద్ర వర్మ

బాపట్ల నియోజకవర్గం(శుభోదయం న్యూస్):



బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుని వివాహ రిసెప్షన్ సందర్భంగా బాపట్ల మండలం పాండురంగా పురం గోల్డెన్ సాండ్స్ 5 స్టార్ హెూటల్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ : సయ్యద్ అబ్దుల్ నజీర్ కి పూల మొక్కలు అందజేసి సాధరంగా స్వాగతం పలుకిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీ వాసుదేవ వినోద్ కుమార్ ,ఎస్పీ ఉమామహేశ్వర్ జాయింట్ కలెక్టర్ భావన ఆర్.డీ.ఓ గ్లోరియా తాసిల్దార్ సలీమా.

## గౌడ సంఘం కార్తీకమాసం అనే సమారాధనకు, ఆర్యవైశ్య వన సమారాధనలో సందడి చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంలో గౌడ సంఘం, ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనలో చింతలపూడి శాసనసభ్యులు, సొంగా రోషన్ కుమార్, పాల్గొని అక్కడ ఉన్న నాయకులతో అక్కా చెల్లెలుగా భావిస్తూ ఎమ్మెల్యే సందడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మరియు ఆర్యవైశ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల లక్ష్మణరావు, రావూరి కృష్ణ, కొంద్రెడ్డి కిషోర్, పరిమి సత్తిపండు, పెనుమర్తి రామ్ కుమార్, మరియు అన్ని వర్గాల నాయకులు పాల్గొన్నడం జరిగింది.

# ఆర్యవైశ్య సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలుమండలం ముంగమూరు వనమిత్రలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన మహెూత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆర్యవైశ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. పెనుగొండ పీఠాధిపతి బాల స్వామీజీ చేతుల మీదుగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు..కావలి నియోజకవర్గం ప్రజలుసుఖ సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నానన్నారు.పెనుగొండ పీఠాధిపతి బాల స్వామీజీ కార్తీకశివపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశిష్టమైన వేద మంత్రోచ్ఛారణల మధ్య శివలింగాభిషేకం, దీపారాధన కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి.భక్తులతో కలిసి కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.. అనంతరం అధికారులతో కలిసి కార్తీక మాసం సందర్భంగా వనమిత్రలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు..ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సభలో ఉన్న వారిని అలరించాయి.కార్యక్రమం మొత్తం కుటుంబమంతా కలిసి పాల్గొనేలా, ఆధ్యాత్మికత వినోదం కలగలిసిన వాతావరణం నెలకొంది.. ఆర్యవైశ్యుల కార్తీక మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ మరియు వారి బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఆర్యవైశ్యులకు విధాలుగా అడ్డగా ఉంటాన ని హామీ ఇచ్చారు..కార్యక్రమం మొత్తం ప్రశాంతంగా భక్తి వాతావరణంలో భారీ జనసందడి మధ్య విజయవంతంగా ముగిసింది.వనమిత్ర ప్రాంగణం కార్తీక మాసానికి తగిన ఆధ్యాత్మిక వాతావరణంతో సందడి చేసింది. ఆర్యవైశ్య కుటుం బ సభ్యులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు మహెూత్స వానికి భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన



**కరీంనగర్ :** పత్తి విక్రయాలపై రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. ఈ నెల 17నుంచి జిన్నింగ్ మిల్లులు సమ్మెకు వెళ్తుండగా సీసీఐ కొనుగోళ్లు ప్రశ్నార్థకమే. పత్తి దిగుబడులు ఇప్పుడిప్పుడే ఎక్కువస్థాయిలో వస్తుండగా విక్రయాలపై ఎఫెక్ట్ పడుతోంది. ఎల్1, ఎల్2, ఎల్3 పేరుతో చెల్లింపులు చేయడం తగదని జిన్నింగ్ మిల్లులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా ఎకరాకు ఏడు క్వింటాళ్లే విక్రయించాలన్న నిబంధన రైతన్నకు గుదిబండగా మారింది. పత్తిని విక్రయించే కీలక సమయంలోనే అటు 7క్వింటాళ్ల నిబంధన, ఇటు జిన్నింగ్ మిల్లుల సమ్మె విక్రయాలపై ప్రభావం చూపుతోంది. దీంతో పత్తిని అమ్మేద్దామా.. ఆగుదామా అన్న మీమాంస అన్నదాతది.

### అడుగడుగునా ఆటంకాలే

పత్తి వేసిన నుంచి రైతులకు కష్టాలే. ఆరంభంలో సకాలంలో వర్షాలు కురిసి సంతోషం నింపగా అంతలోనే అకాల వర్షాలు విరుచుకుపడగా పెట్టుబడి తడిసిమోపైడెంది. స్వల్ప విరామంతోనే భారీవర్షాలు కురియడంతో పైరు ఎదుగకపోగా కోలుకోని దెబ్బతీశాయి. కలుపు నివారణకు మళ్లీ మళ్లీ ఖర్చు చేయాల్సి రాగా కూలీల కొరతతో అధిక కూలీ చెల్లించి ఆర్థికంగా నష్టపోయారు. తొలి పత్తి, రెండో పత్తి తీయగా కూలీలను ఎక్కువగా వినియోగించారు. పైపెచ్చు కూలీ రేటు అధికం. తీరా పంట చేతికొచ్చిన దశలో అమ్ముకుందామంటే దళారుల దోపిడీతో చిక్కిశల్యమవుతున్నారు. మార్కెట్ ఆరంభంలో ధరలను పెంచి మార్కెట్‌కు పత్తి ఎక్కువగా వచ్చే సమయంలో కూటమి కట్టి ధరలను అమాంతం తగ్గిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొడవు పింజ రకానికి క్వింటాల్‌కు రూ.8,110 కాగా మధ్య రకం రూ.7,710గా నిర్ణయించగా మార్కెట్లలో, జిన్నింగ్ మిల్లులో వేయి తక్కువగా కొనుగోలు చేస్తూ రైతుల శ్రమను దోచేస్తున్నారు.

### హవ్వా.. ఎకరా ఏడు క్వింటాళ్లా?

పత్తి కొనుగోళ్లలో ఏడు క్వింటాళ్ల నిబంధనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సవరించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. ఎర్ర నేలలో సాగునీటి లభ్యతను బట్టి ఎకరాకు 8నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశముండగా నల్లరేగడి నేలలో ఎకరాకు 15%-% 20క్వింటాళ్ల దిగుబడి రావడం సహజం. ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే విక్రయించేందుకు సీసీఐ అనుమతిస్తోంది. మిగతా పత్తిని ఎవరికి విక్రయించాలని ప్రశ్నిస్తున్నారు. ఏడు క్వింటాళ్ల వరకు విక్రయించిన రైతులు మిగతా పత్తిని అమ్మేందుకు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. కేంద్రం నిబంధనను సడలిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర మార్కెట్లో కొనుగోళ్లు జరుగుతుండగా 8జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారు.

### వివరాల వెల్లడిలో డీఎంవో మౌనం

పత్తి కొనుగోళ్ల వివరాల వెల్లడిలో జిల్లా మార్కెటింగ్‌శాఖ వైఖరి ఆరోపణలకు తావిస్తోంది. ఇప్పటివరకు సీసీఐ, ప్రైవేట్ కొనుగోలు చేసింది ఎంత, జిన్నింగ్ మిల్లులు, మార్కెట్ వారీగా కొనుగోళ్ల వివరాల వెల్లడిలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్ విముఖత చూపారు. కార్యాలయానికి వెళ్లగా అందుబాటులో లేకపోగా వాట్సాప్ మెసేజ్ ద్వారా వివరాలు కావాలని కోరగా అందుబాటులోకి రాలేదు. కార్యాలయ సిబ్బంది డీఎంవోనే అడగాలని చెప్పడం విశేషం.

### రేపటి నుంచి జిన్నింగ్ మిల్లుల సమ్మె

ఎల్1, ఎల్2 విధానాల పేరుతో పాటు స్లాట్ బుకింగ్ పేరిట భారత పత్తి సంస్థ(సీసీఐ) ఇబ్బందులకు గురి చేస్తోందని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ తీవ్రస్థాయిలో మండిపడుతోంది. ఎల్1, ఎల్2 విధానాలను ఎత్తివేసి అన్నింటిని ఒకే విధానం కిందకు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవద్దని, ఇప్పటికే బుక్ చేసుకున్నవారు కూడ పత్తి అమ్మేందుకు జిన్నింగ్ మిల్లులు, మార్కెట్ యార్డులకు రావద్దని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి హమీద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### జమ్మికుంటలో పత్తి కొనుగోళ్లు బంద్

జమ్మికుంట పత్తి మార్కెట్‌లో సోమవారం నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లుల యాజమానులు వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో పత్తిని మార్కెట్ యార్డుకు తేవద్దని మార్కెట్ చైర్‌పర్సన్ పూల్లూరి స్వప్న శనివారం విజ్ఞప్తి చేశారు. రైతులు గమనించాలని సూచించారు.

# ఇందిరమ్మ జీ ప్లస్ వన్



**కరీంనగర్‌రూరల్:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్టణ పేదలకు ప్రయోజనకరంగా మారింది. మున్సిపాలిటీల్లో జీ ప్లస్ వన్ పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అనుమతించింది. దిగువ, మొదటి అంతస్తుల్లో కలిపి ఇంటి విస్తీర్ణం 400 చదరపు అడుగులు ఉండాలని సూచించింది. పట్టణ ప్రాంతాల్లో తక్కువ విస్తీర్ణంలో ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో 1,313 ఇళ్లు, చొప్పదండిలో 527, హుజూరాబాద్ 324, జమ్మికుంటలో 281, కొత్తపల్లికి 197 ఇళ్లు మంజూరయ్యాయి. ఆయా మున్సిపాలిటీల్లో ప్రభుత్వ ఉత్తర్వులతో తక్కువ విస్తీర్ణం ఉన్న లబ్ధిదారులు జీ ప్లస్ వన్ విధానంలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఏర్పడింది.

### బిల్లు చెల్లించే విధానం

పట్టణ ప్రాంతాల్లో నిర్ణీత స్థలం లేనివారు ఇందిరమ్మ ఇంటిని జీ ప్లస్ వన్ విధానంలో నిర్మించుకోవాలంటే ముందుగా గృహ నిర్మాణశాఖ డిప్యూటీ ఈఈ నుంచి అనుమతి పొందాలి. దిగువ, మొదటి అంతస్తుల్లో కలిపి రెండు గదులతో పాటు వంటగది, మరుగుదొడ్డి, స్నానాల గదిని మొత్తం 600చదరపు అడుగులకు మించకుండా నిర్మించాలి. గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.లక్ష, రూఫ్ లెవల్‌కు రూ.లక్ష, మొదటి అంతస్తుకు రూ.2లక్షలు, మొత్తం ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత చివరి విడత రూ.లక్ష చొప్పున మొత్తం రూ.5 లక్షల బిల్లు చెల్లిస్తారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాల్లోను నిర్ణీత విస్తీర్ణం తక్కువ ఉన్న లబ్ధిదారులకు జీ ప్లస్ వన్ విధానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకా శముందని గృహనిర్మాణసంస్థ అధికారులు పేర్కొంటున్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తక్కువ విస్తీర్ణం ఉన్న ఐదుగురు లబ్ధిదారులను గుర్తించాం. మిగితా మున్సిపాలటీల్లోని లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు చేపట్టాం. తక్కువ విస్తీర్ణం ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# బిజినెస్

## రూ.76,248 కోట్లకు టీఎమ్‌పీవీఎల్ లాభం




టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఏకీకృత ఖాతాల ప్రకారం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.76,248 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. బ్రిటిష్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు ఆగడం ప్రధాన కారణం. 2024-25 ఇదే మూడు నెలల్లో లాభం రూ.3,521 కోట్లుగా ఉంది. ఈసారి జేఎల్‌ఆర్ కార్యకలాపాల నిలిపివేత వల్ల రూ.82,600 కోట్ల లాభం వచ్చిందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో కంపెనీ తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపార విభజన, బదిలీ వల్ల వచ్చిన లాభం కూడా ఇందులో ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.83,656 కోట్ల నుంచి రూ.72,349 కోట్లకు తగ్గింది. తగ్గిన జేఎల్‌ఆర్ ఆదాయం : జేఎల్‌ఆర్ ఆదాయం 24.3% తగ్గి 4.9 బిలియన్ పౌండ్ల (దాదాపు రూ.57,200 కోట్ల)కు చేరుకుంది. సైబర్ దాడితో జేఎల్‌ఆర్ ఆర్థిక అంశాలపై ప్రభావం పడింది. ఎబిట్ మార్జిన్ -8.6 శాతంగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో టాటా ప్యాసింజరు వాహన వ్యాపార ఆదాయం 15.6% వృద్ధితో రూ.13,500 కోట్లకు చేరుకుంది. ప్యాసింజరు వాహనాలు(పీవీ), విద్యుత్ వాహనాల(ఈవీ) అమ్మకాలు 10.8% పెరిగి 1,44,500 యూనిట్లకు చేరాయి. సైబర్ దాడుల వల్ల జేఎల్‌ఆర్ వినియోగదార్ల సమాచారం లీక్ అయ్యే అవకాశంపై ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చినట్లు టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్ఓ పీబీ బాలాజీ తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో సైబర్ దాడులు జరగడంతో జేఎల్‌ఆర్ ప్లాంట్లలో తయారీ నిలిపేసిన సంగతి తెలిసిందే.

## జీఎస్టీ ఎఫెక్ట్.. నిరాశపరిచిన ఎక్సైడ్ ఇండస్ట్రీస్




బ్యాటరీ తయారీ సంస్థ ఎక్సైడ్ ఇండస్ట్రీస్ సెప్టెంబర్ త్రైమాసికంలో పనితీరు పరంగా ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయింది. లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 26 శాతం తగ్గి రూ.174 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.233 కోట్లుగా ఉంది. ఆదాయం సైతం ఈ కాలంలో 2 శాతం తగ్గి రూ.4,364 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో లాభం రూ.448 కోట్లుగా ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో లాభం రూ.454 కోట్లతో పోల్చి చూస్తే ఒక శాతం తగ్గింది. జీఎస్టీ రేట్ల మార్పు ప్రభావం సెప్టెంబర్ త్రైమాసికం పనితీరుపై ప్రభావం చూపించినట్టు కంపెనీ తెలిపింది. బ్యాటరీలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని గుర్తు చేసింది. రేట్లు తగ్గిన తర్వాత కొత్త స్టాక్‌ను తెప్పించుకుందామని భాగస్వాములు భావించడంతో డిమాండ్ స్తబ్దుగా ఉన్నట్టు వివరించింది. లిథియం అయాన్ బ్యాటరీ ప్లాంట్ నిర్మాణం ఆశించిన విధంగా పురోగతిలో ఉన్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో అవిక్‌రాయ్ తెలిపారు.

# కొండదిగుతున్న బంగారం.. ఒకేరోజు తగ్గిన రూ 5 వేలు ధర

### రూ.1.21 లక్షలకు పడిపోయిన తులం విలువ

**న్యూఢిల్లీ :** బంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా షట్‌డౌన్ ముగియడం, ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు సంకేతాలివ్వడంతో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం శనివారం ఒకేరోజు రూ.5000 తగ్గి రూ.1,21,895కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర శుక్రవారం ఒకేరోజు 127 డాలర్లు పడిపోవడం కూడా గోల్డ్ ధర తగ్గడానికి ప్రధాన కారణమని బులియన్ వర్తకులు పేర్కొన్నారు.

### రూ.8 వేలు దిగొచ్చిన కిలో వెండి

బంగారంతోపాటు వెండి ధరలు దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.8,700 తగ్గి రూ.1,53,720కి తగ్గింది. కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ వెండి 5.56 శాతం తగ్గి 50.21 డాలర్లకు పడిపోవడం కూడా మరో కారణం.

### భవిష్యత్తులో డిమాండ్ అంతంతే

ప్రస్తుతం తగ్గుముఖం పట్టిన బంగారం భవిష్యత్తులో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నదని విశ్లేషకులు అంటున్నారు. స్వల్పకాలంపాటు బంగారం ధరలు దిద్దుబాటుకు గురికావచ్చని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. దేశీయంగా పండుగ సీజన్ కూడా ముగియడం, ఇప్పట్లో పెళ్లిళ్లు కూడా లేకపోవడంతో డిమాండ్ గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు.




పసిడి ధరలు తగ్గడానికి కారణాలు..

ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు ప్రకటించడం

అమెరికా షట్‌డౌన్ ముగియడం..

ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడటం

# జియో కొత్త రీచార్జ్.. 200 రోజుల చౌక ప్లాన్

టెలికాం రంగంలో అతిపెద్ద యూజర్ బేస్, రీఛార్జ్ ప్లాన్ల విస్తృత పోర్ట్‌ఫోలియోను కలిగి ఉన్న రిలయన్స్ జియో.. తన కస్టమర్ల కోసం తక్కువ-ధర, హై-ఎండ్ విభాగాలలో విస్తృత శ్రేణి ప్లాన్‌లను అందిస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ రోజులు సిమ్ కార్డును యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే కస్టమర్ల కోసం దీర్ఘకాల వ్యాలిడిటీతో చౌక రీచార్జ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. మిలియన్ల మంది మొబైల్ వినియోగదారుల అవసరాలను గుర్తించి, జియో ఇప్పుడు దీర్ఘకాలిక వ్యాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ల జాబితాలో చేర్చిన ప్లాన్ ధర రూ.2025. ఖరీదైన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్ కొనడానికి ఇష్టపడని కస్టమర్లకు ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక. జియో ఈ ప్లాన్‌ను ఉత్తమ 5జీ ప్లాన్లలో ఒకటిగా లిస్ట్ చేసింది.

### ప్లాన్ ప్రయోజనాలు

జియో తన రూ.2025 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ తో వినియోగదారులకు 200 రోజుల సుదీర్ఘ వాలిడిటీని అందిస్తుంది. అన్ని మొబైల్ నెట్ వర్క్ లకు 200 రోజుల పాటు అపరిమిత కాలింగ్ ను ఆనందించవచ్చు. ఇక డేటా ప్రయోజనాల విషయానికి వస్తే.. 200 రోజుల పాటు మొత్తం 500 జిబి డేటాను అందిస్తుంది. రోజుకు 2.5 జీబీ వరకు హై స్పీడ్ డేటాను వినియోగించుకోవచ్చు. ఇంకా ఈ ప్లాన్ లో రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు ఉన్నాయి. ఈ ప్లాన్ తో అపరిమిత 5జీ డేటాను ఆనందివచ్చు. జియో యూజర్లు ఈ ప్లాన్ తో కొన్ని అదనపు ప్రయోజనాలను కూడా పొందుతారు. ఈ ప్లాన్ లో మూడు నెలల పాటు జియో హాట్ స్టార్ కు ఉచిత సబ్ స్క్రిప్షన్ కూడా ఉంది. మీరు టీవీ ఛానెల్స్ చూడాలనుకుంటే జియో టీవీకి కూడా ఉచిత యాక్సెస్ పొందుతారు. డేటా స్టోరేజ్ కోసం 50 జీబీ జియో ఏఐ క్లౌడ్ స్టోరేజ్ కూడా ఈ ప్లాన్ లో ఉంది.




# స్పోర్ట్స్

# చెలరేగిన భారత బౌలర్లు.. 132 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్

రాజ్‌కోట్ వేదికగా సౌతాఫ్రికా-ఎతో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్-ఎ బౌలర్లు నిప్పులు చెరిగారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా-ఎ జట్టు.. భారత బౌలర్ల ధాటికి 30.3 ఓవర్లలో కేవలం 132 పరుగులకే కుప్పకూలింది. యువ ఆల్‌రౌండర్ నిశాంత్ సింధు అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచాడు. సింధు తన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. ఈ హర్యానా ఆటగాడు 7 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు హర్షిత్ రాణా మూడు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో మూన్‌స్వామి(33) టాప్ స్కోరర్‌గా నిలవగా.. పొటిగిటర్(23), ప్రిటోరియస్(21) రాణించారు. మొత్తం ఐదుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. కాగా తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా-ఎ జట్టును 4 వికెట్ల తేడాతో భారత్ చిత్తు చేసింది. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల సిరీస్ మెన్ ఇన్ బ్లూ 1-0 ఆధిక్యంలో ఉంది.

### తుది జట్లు భారత్

రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, తిలక్ వర్మ(కెప్టెన్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి,నిశాంత్ సింధు,హర్షిత్ రాణా, విప్రజ్ నిగమ్,అర్ష్‌దీప్ సింగ్,ప్రసిద్ కృష్ణ

### సౌతాఫ్రికాజి



రివాల్డో మూన్సామి(వికెట్ కీపర్), లువాన్-డ్రే ప్రిటోరియస్, జోర్డాన్ హెర్మాన్, మార్క్వెస్ అకెర్మాన్(కెప్టెన్), సినెథెంబ క్వెషిలే, డయాన్ ఫారెస్టర్, ప్రెనెలన్ సుబ్రాయెన్, లూథో సిపమ్లా, డెలానో పోట్గీటర్, న్కాబయోమ్జి పీటర్, ఒట్నీల్ బార్ట్‌మన్

## శాంసన్ నిజాయతీపరుడు.. రాజస్థాన్‌ను ఎందుకు వీడాడంటే..?



ఐపీఎల్‌లో బిగ్గెస్ట్ ట్రేడ్‌డీల్‌లో సంజూ శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. ఏడేళ్లుగా రాజస్థాన్ రాయల్స్ తో కొనసాగిన సంజూ ఇప్పుడు చెన్నై జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. సంజూ రాజస్థాన్‌కు గుడ్ బై చెప్పడానికి కారణాలు లేకపోలేదు. కొన్ని సీజన్లుగా జట్టు ప్రదర్శన ఆశించినతంగా లేకపోవడంతో నిరాశచెందిన శాంసన్.. కొత్త ఫ్రాంచైజీకి ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. తమ జట్టుకు పద్నాలుగేళ్లు ఆడిన శాంసన్‌ను వదిలేయడంపై రాజస్థాన్ యజమాని మనోజ్ బడలే ఏం చెప్పాడంటే..? 'ఈ ఏడాది.. అంతకంటే ముందు నుంచి కూడా శాంసన్ తాను జట్టు మారాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. అతడలా మాతో చెప్పగానే అందరం షాకయ్యాం. టీమ్ మేనేజ్‌మెంట్ సమావేశమై చర్చించాం. సంజూ చాలా నిజాయతీపరుడు. కానీ, అతడు వ్యక్తిగతంగా డల్‌గా కనిపించాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ అంటే అతడికి చాలా ఇష్టం, గౌరవం. గత పద్దెనిమిది సీజనల్లో ఒకస్మారి కూడా విజేతగా నిలవకపోవడం కూడా సంజూలో మార్పు తెచ్చింది. పద్నాలుగేళ్లు అతడు రాజస్థాన్‌కు విశేష సేవలందించాడు. ఐపీఎల్‌లో అతడు కొత్త జర్నీ చేయాలనుకుంటున్నాడు. ఇన్నాళ్లు రాజస్థాన్ అభిమానులు అతడి ఆటలను, సిక్సర్లను ఎంతో ఎంజాయ్ చేశారు' అని తెలిపాడు.


### 2021లో కెప్టెన్సీ

తొలిసారి 2013లో రాజస్థాన్‌కు ఆడిన శాంసన్ 2015 తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లాడు. అక్కడ మూడు సీజన్లు ఆడిన అతడు మళ్లీ 2018లో రాజస్థాన్ గూటికి చేరాడు. 2021లో కెప్టెన్సీ చేపట్టిన సంజూ మరసటి ఏడాదే జట్టును ఫైనల్ చేర్చాడు. కానీ, టైటిల్ పోరులో గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచింది. పద్దెనిమిదో సీజన్‌లో గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన అతడు.. తిరిగి వచ్చేసరికి ప్లే ఆఫ్ రేసులో రాజస్థాన్ లేదు. పైగా రియాన్ పరాగ్ సారథిగా రాణించడం, యశస్వీకి జతగా వైభవ్ సూర్యవంశీ రూపంలో డేంజరస్ ఓపెనర్ దొరకడంతో సంజూ జట్టు మారడమే శరణ్యం అనుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్ ముగియగానే అతడు సీఎస్కేకు అనుకూలంగా పోస్ట్‌లు పెట్టాడు. దాంతో.. వచ్చే ఏడాది సంజూ చెన్నైకి ఆడడం ఖాయమనుకున్నారంతా. అనుకున్నట్టే ట్రేడ్ డీల్ ద్వారా చెన్నై అతడిని కొనేసింది.

## ఈడెన్స్‌లో అనూహ్య ఓటమి.. డబ్ల్యూటీసీలో టీమిండియాకు షాక్..!



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ప్రతి విజయం ఫైనల్ అవకాశాల్ని మెరుగుపరుస్తుంది. అలానే ప్రతి ఓటమి ర్యాంక్‌ను తగ్గిస్తూ పోతోంది. ఇప్పుడు భారత జట్టు రెండో పరిస్థితిని ఎదుర్కొంటోంది. డబ్ల్యూటీసీ 2025-27 సీజన్‌లో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసి.. వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేయడంతో మూడో ర్యాంక్‌లో నిలిచిన టీమిండియాకు పెద్ద షాక్. ఈడెన్ గార్డెన్స్‌లో అనూహ్య ఓటమితో భారత ర్యాంక్ పడిపోయింది. ఈడెన్ గార్డెన్స్‌లో టీమిండియాదే గెలుపు అనుకున్న ప్రతిఒక్కరూ కంగుతిన్నారు. స్వల్ప ఛేదనలో తడబడిన భారత ఆటగాళ్లు సమిష్టి వైఫల్యంతో జట్టును ముంచారు. స్పిన్ ట్రాక్‌ను కోరిమరి తయారుచేయించుకున్నప్పటికీ అదే పిచ్ మీద మనోళ్లు చేతులెత్తేశారు. 124 పరుగుల ఛేదనలో అక్షర్ పటేల్(26) మినహా ఏ ఒక్కరూ కూడా క్రీజులో నిలబడకపోవడంతో ఆలౌటై ఘోర పరాభవం చవిచూసింది. పదమూడేళ్ల తర్వాత ఈడెన్స్‌లో విక్టరీ కొట్టిన దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లగా.. టీమిండియా నాలుగో స్థానంలో నిలిచింది. మూడు మ్యాచుల్లో మూడు నెగ్గిన ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. గత మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో సఫారీ టీమ్ రెండో ర్యాంక్ కైవసం చేసుకుంది. ఒక విజయం, రెండు డ్రాలతో శ్రీలంక మూడో స్థానంలో కొనసాగుతోంది.




# శివ రీ రిలీజ్.. రెండు రోజుల్లోనే ఆల్‌టైమ్ వసూళ్లు!

నాగార్జున– ఆర్జీవీ కాంబోలో వచ్చిన కల్ట్ మూవీ శివ. తెలుగు సినీ ఇండస్ట్రీ గతిని మార్చేసిన ఈ చిత్రమిది. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీతోనే రాం గోపాల్ వర్మ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ కల్ట్ మూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. ఈ మూవీని తాజాగా 4కె వర్షన్‌లో రీ రిలీజ్ చేశారు మేకర్స్. ఈనెల 14న వచ్చిన ఈ చిత్రం కోసం నాగ్ ఫ్యాన్స్ ఒక్కసారిగా థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో తొలిరోజే ఈ చిత్రం ఏకంగా రూ.2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. సరికొత్త 4కె వర్షన్‌లో రిలీజైన ఈ మూవీ రెండు రోజుల్లోనే రూ.3.95 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. అప్పట్లోనే రూ.4 కోట్లు రాబట్టిన శివ.. రీ రిలీజ్‌లోనూ సత్తా చాటడం చూస్తుంటే ఈ సినిమా క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.



# నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్.. 3డీ ఫార్మాట్‌లో 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మరోసారి థియేటర్స్‌లో 'ఆవారా'


ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల సినిమాలతోపాటు చిన్న హీరోల మూవీస్ కూడా థియేటర్లలో రీరిలీజ్ అవుతూ ఎంతో పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని చిత్రాలు రిలీజ్ సమయంలో కంటే రీరిలీజ్‌లో మరింత ఎక్కువ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ చిత్రానికి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో విడుదలైన 'ఆవారా' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, యూత్‌ను కట్టిపడేసిన సాంగ్స్‌తో ఇప్పటికీ గుర్తుండిపోతోంది. ఈ పాటలు ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా రికార్డులు సృష్టించిన 'ఆవారా' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా... నవంబర్ 22న తిరిగి థియేటర్లలో! మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ విడుదల చేసిన పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# నాకు పర్సనల్ ఫోన్ నంబర్ లేదు

తెలంగాణలోని వనపర్తి సంస్థానికి చెందిన అదితీ రావు హైదరీ ప్రస్తుతం హీరోయిన్‌గా తెలుగు, తమిళ, హిందీ సినిమాలు చేస్తోంది. హీరో సిద్దార్థ్‌ని పెళ్లి చేసుకుని ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. అయితే ఈమె పేరు చెప్పి ఓ వ్యక్తి.. పలువురు ఫొటోగ్రాఫర్స్‌ని మోసం చేస్తున్నాడు. ఇది అదితీ దృష్టికి వచ్చేసరికి స్వయంగా దీని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి హెచ్చరించింది. 'వాట్సాప్‌లో నా పేరుతో ఎవరో ఓ వ్యక్తి.. ఫొటోషూట్స్ కోసం పలువురు ఫొటోగ్రాఫర్స్‌కి మెసేజులు చేస్తున్నాడు. కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. అయితే అది నేను కాదు. ఇలా నేను మెసేజ్ చేయను. చెప్పాలంటే నాకు వ్యక్తిగత ఫోన్ నంబర్ ఏం లేదు. నా టీమ్ ద్వారా నేను సంప్రదిస్తాను. కాబట్టి ఆ నంబర్ నుంచి మెసేజులు ఏమైనా వస్తే స్పందించొద్దు' అని అదితీ రావ్ హైదరీ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. సదరు మోసగాడి నంబర్ కూడా వెల్లడించింది. 2006 నుంచి అదితీ సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషల్లో నటించింది. టాలీవుడ్‌లో 'సమ్మోహనం' ఈమెకు తొలి మూవీ. తర్వాత అంతరిక్షం, వీ, మహాసముద్రం చిత్రాల్లో నటించింది. 'సమ్మోహనం'తో హిట్ కొట్టినప్పటికీ మిగిలనవన్నీ ఫెయిల్ అయ్యాయి. 'మహాసముద్రం'లో నటిస్తున్న టైంలో హీరో సిద్ధార్థ్‌తో అదితీ ప్రేమలో పడింది. తర్వాత మూడేళ్ల పాటు ప్రేమించుకుని 2024లో వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు.




# కొరగజ్జ మరో కాంతార కానుందా..? ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉడయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.